ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 17.05.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా పలు చోట్ల ధాన్యం తడిసిపోగా, పలు పంటలు దెబ్బతిన్నాయి. మరో ఐదు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.
2. రాష్ట్ర వార్షిక లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయం పెంచడానికి అధికారులు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.
3. రాష్ట్రానికి కరువు వస్తే కేంద్ర ప్రభుత్వం రెండు రూపాయిలు కూడా సాయం చేయలేదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళి రాష్ట్రానికి కరువు సాయం తీసుకురావాలని డిమాండ్ చేశారు.
4. ప్రేక్షకుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ సినిమా హాళ్లను నేటి నుంచి పది రోజుల పాటు మూసి వేయాలని నిర్ణయించినట్లు యజమానులు ప్రకటించారు.

---------

**వర్షాలు-వాతావరణం**

రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతున్నారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మహబూబాబాద్, మహబూబాబాద్, , హైదరాబాద్, హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వనపర్తి జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిశాయి. వర్షాల కారణంగా పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. పలు ప్రాంతాల్లో మామిడి, బొప్పాయి, ఇతర పంటలు

దెబ్బతిన్నాయి. ఈదురుగాలుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గ్రేటర్ హైదరాబాద్ నిన్న భారీ వర్షానికి రోడ్లు, పలు కాలనీలు జలమయం అయ్యి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా, ఈరోజు నుంచి మరో నాలుగు రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో కొన్నిచోట్ల ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు ఉంటాయని ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. హైదరాబాద్ నగరంలోనూ పలు ప్రాంతాల్లో ఓ మోస్తరుగా కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మ్యాన్ హోల్స్ నిర్వహణ, వరద ముంపు నివారణపై దృష్టిసారించాలని, విద్యుత్ సరఫరా స్తంభించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని అప్రమత్తం చేశారు.

(డెస్క్)

**గ్రేటర్ వరంగల్ -కంట్రోల్ రూమ్**

గ్రేటర్ వరంగల్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు, అధికారులు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తెలిపారు. నగర వాసులు 1800 425 1980 ప్రత్యేక టోల్ ఫ్రీ, 9701999645 మొబైల్, 9701999676 వాట్సప్ నంబర్ ల ద్వారా సమస్యను తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

(వరంగల్ జిల్లా పి టి సి)

**మంచిర్యాల-వర్షాలు**

మంచిర్యాల జిల్లా లో అర్ధరాత్రి నుంచి ఈ తెల్లవారు జామువరకు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి దండేపల్లి మండలంలోని ధర్మ రావు పేట, లింగాపూర్, మేదర్పేట, ముత్యంపేట

మామిడిపల్లి, గ్రామాల్లో పలు చోట్లు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పలుచోట్ల ధాన్యం తడిసిపోయింది. అప్రమత్తమైన సిబ్బంది విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

(పిటిసి, మంచిర్యాల జిల్లా)

**జనగామ- వర్షం**

జనగామ జిల్లాలో నిన్న రాత్రి ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీవర్షం కారణంగా ప్రజలు ఇబ్బంది పడ్డారు. వర్షం, ఈదురు గాలులు వర్షం కారణంగా జిల్లా వ్యాప్తంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. జనగామ జిల్లా కేంద్రంలో కురిసిన వర్షానికి పలుచోట్ల రోడ్లు జలమయం అయ్యాయి.

(పీటీసీ, జనగామ)

**సంగారెడ్డి-వర్షం**

సంగారెడ్డి జిల్లాలో నిన్న సాయంత్రం 33.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లావ్యాప్తంగా ఆరు మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం, నమోదు కాగా వట్పల్లి, గుమ్మడిదల, హత్నూరు మండలంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది.

(SANGAREDDY. PTC)

**సిరిసిల్ల-పిడుగు పాటు**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నిన్న సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం పడింది. పిడుగులు పడి ఇద్దరు మృత్యువాత పడ్డాగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. విద్యుత్ స్తంబాలు కూలిపోయి విద్యుత్ సరఫరా కు అంతరాయము కలిగింది. తూకం వేసేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం తడిసి పోయింది. (పీటీసీ, సిరిసిల్ల)

**సీఎం-రివ్యూ**

రాష్ట్ర వార్షిక లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయం పెంచడానికి అధికారులు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకోసం

శాఖల మధ్య సమన్వయం ఉండాలని, పన్నుల ఎగవేత విషయంలో ఎలాంటి లోసుగులు లేకుండా కఠిన చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. బడ్జెట్‌లో నిర్ధేశించిన మేరకు రాబడి సాధించడానికి నెలవారి టార్గెట్‌తో పనిచేయాలన్నారు. గత ఏడాది సమకూరిన ఆదాయంపై అసంతృప్తిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి జీఎస్టీ ఎగవేత లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంచనా మేరకు జీఎస్టీ సాధించడంలో క్షేత్రస్థాయి పరిశీలనలు, ఆడిటింగ్‌లను పకడ్బంధీగా జరపాలన్నారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని చెప్పారు. అక్రమ మద్యం రవాణాను అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం 2021లో భూముల విలువను, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచిందని, ఇప్పటికీ చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉందన్నారు. నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉంటుందన్న ముఖ్యమంత్రి ఆ క్రమంలో ధరల సవరణకు చర్యలు చేపట్టాలని సూచించారు.

(పీఎన్)

**ఆదిలాబాద్-కలెక్టర్**

ఆదిలాబాద్ జిల్లాలో వర్షా కాలం పంటల సాగుకు రేపటిలోపు నాణ్యమైన విత్తనాల సరఫరా యాక్షన్ ప్లాన్ తయారు చేసి జిల్లాకు సరిపడా విత్తనాలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ లో విత్తన, ఎరువుల డీలర్ల తో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

(పీటీసీ, ఆదిలాబాద్)

**ఖమ్మం-విత్తనాలు**

రానున్న వర్షా కాలం సీజన్లో ఖమ్మం జిల్లాలో రైతులకు సరిపడా పత్తి, మిర్చి, మొక్కజొన్న, వరి, తదితర విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఖమ్మం జిల్లా వ్యవసాయశాఖ అధికారి

విజయనిర్మల తెలిపారు. ఖమ్మంలో విత్తన కంపెనీ డీలర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు.

(పీటీసీ, ఖమ్మం)

**వ్యవసాయం -కరువు:**

రాష్ట్రానికి కరువు వస్తే కేంద్ర ప్రభుత్వం రెండు రూపాయిలు కూడా సాయం చేయలేదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ లో ఈ రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీ కి వెళ్ళి రాష్ట్రానికి కరువు సాయం తీసుకురావాలని ఆయన డిమాండు చేశారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా BJP బాధ్యతా రహితంగా మాట్లాడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలోని జిల్లాలు, మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, భూగర్భ జలాలు అడుగంటి, బోరు బావుల మీద ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు, రైతు కూలీలకు ఉపాధి కరువైందని అన్నారు. తాగు నీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా కర్ణాటకతో తమ ప్రభుత్వంతో సంప్రదించిందని తెలిపారు. ఇలాంటి సమయంలో బాధ్యత లేకుండా మాట్లాడటం రాజకీయ పక్షాలకు సరికాదని అన్నారు.  గతంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం రాష్ట్రానికి 2800 కోట్ల రూపాయిల కరువు నిధులు పంపారని గుర్తు చేశారు. అలాగే సన్న వడ్లకే బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి అనలేదని పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు.

(MSL)

**సినిమా థియేటర్ల మూత**

రాష్ట్ర వ్యాప్తంగా  సింగిల్ స్క్రీన్ సినిమా థియేటర్లు ఈ రోజు నుంచి పది రోజుల పాటు మూసి వేస్తున్నట్లు యాజమాన్యాలు ప్రకటించాయి. థియేటర్ ఆక్యుపెన్సీ పడిపోవడంతో యాజమాన్యాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి.  రెండు నెలలుగా కొత్త సినిమాలు విడుదల కాకపోవడం, ఎన్నికలు, ఐపీఎల్ క్రికెట్ పోటీల కారణంగా థియేటర్లకు ప్రేక్షకుల తాకిడి పూర్తిగా పడిపోయింది. దీంతో కరెంట్ ఖర్చులకు కూడా డబ్బులు రావడం లేదని ఆవేదన చెందిన

సింగిల్ స్క్రీన్ థియేటర్ యజమానులు 10 రోజుల పాటు మూసివేయాలని నిర్ణయించుకున్నారు.

(డెస్క్)

**సంగారెడ్డి-కలెక్టర్**

సంగారెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో కంది, ఇంద్రకరణ్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సహకార సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాలని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పులకనుగుణంగా ఉదయమే కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు చేపట్టి తూకం వేసి , మిల్లులకు రవాణా చేయాలని సూచించారు.

(SANGAREDDY PTC)

**భూపాలపల్లి-ధాన్యం కొనుగోళ్లు**

యసంగి ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో యాసంగి ధాన్యం కొనుగోళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూయసంగి ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా117 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

(పిటిసి హనుమకొండ)

**భూపాలపల్లి-కలెక్టర్**

భూపాలపల్లి జిల్లాలో అన్ని మండలాల్లో సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తహసిల్దార్లను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం లోని మినీ సమావేశపు హాలులో సోలార్ ప్లాంట్ నిర్మాణానికి స్థల సేకరణ, మహాదేవపూర్-సిరంచి జాతీయ రహదారి నిర్మాణానికి సీఏ ల్యాండ్, మీ సేవా కేంద్రాల దరఖాస్తులు, ధరణి సమస్యలు పరిష్కారంపై తహసిల్దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

(పిటిసి హనుమకొండ)

**సిరిసిల్ల-సాగు**

వేసవి వరి పంట కోసిన తర్వాత వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడటంతో పాటు నేల సారం తగ్గుతుందని, వాటిని అలాగే దుక్కులు దున్ను కోవడం వల్ల అనేక వ్యవసాయ ప్రయోజనాలు ఉన్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. వేసవి దుక్కులు అనేవి వ్యవసాయంలో ఒక ముఖ్యమైన పద్ధతి అని, ఈ పద్ధతిలో రైతులు వేసవి కాలంలో తమ పొలాలను లోతుగా దున్నుకోవాలని సూచించారు.

(పిటిసి,రాజన్న సిరిసిల్ల జిల్లా)

**సిరిసిల్ల-ధర్నా**

ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని కోరుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శివారు నాంపల్లి అనుపురం ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్ద ఈ ఉదయం రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. నుపురం వద్ద కరీంనగర్ -వేములవాడ ప్రధాన రహదారి పై వడ్ల సంచులు వేసి బైఠాయించడంతో రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ధర్నా విరమింప చేసే ప్రయత్నం చేశారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల)

**పీసీసీ-మహేశ్ గౌడ్**

కాంగ్రెస్ హై కామండ్ త్వరలోనే రాష్ట్ర ప్రదేశ్ కమిటీకి కొత్త అధ్యక్షుడిని నియమిస్తునందని ఎమ్మెల్సీ, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. నిన్న గాంధీ భవన్ లో విలేకరులతో మాట్లాడుతూ కొత్త పీసీసీ అధ్యక్ష పదవికి తాను కూడా ఎమ్మెల్సీ రేసులో ఉన్నానని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో బీఆర్ఎస్ నాయకులు అనవసరంగా ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు.

(HYD-PTC)

**హైదరాబాద్-ఈవీడీఎం**

హైదరాబాద్ నగరంలో భారీ వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీలోని ఎన్‌ఫోర్స్ మెంట్ విజిలెన్స్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఈవీడీఎం) విభాగం ముందస్తు హెచ్చరికలు జారీచేసింది. మధ్యాహ్నం

3 నుంచి 4 గంటల మధ్య భారీ వర్షం కురిసే అవకాశముందని, ఆ సమయంలో ప్రయాణాలు లేకుండా చూసుకోవాలని ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ నంబర్ 040-21111111, డీఆర్ఎఫ్ నంబర్ 9000113667కు కాల్ చేయాలని సూచించారు.

(డెస్క్)